చిచ్చు బుడ్డి

"మామయ్యగారి దగ్గర్నుంచి జాబొచ్చింది." అన్నాడు రాఘవరావు తన భార్య మాధవితో.

"ఏమని రాశారేమిటి ?" అన్నట్టు చూసింది తలడివంక కొబ్బరి తురుముతూనే.

"ఏముంది ? దీపావళికి మూణ్ణాలుగు రోజుల ముందుగానే వీలు జూసుకు రమ్మని !"

"వెడదామండీ ? ఎన్నాళ్లయిందో అమ్మ నాన్నల్ని బాబూ పాపల్నూ చూసి !" అంది ఆత్రుతతో నిజానికి ఓ రెణ్నెల్ల క్రిందటే ఓ మాటు వారందర్నీ దర్శించి వచ్చింది !

"బాబోయ్— నేనొస్తాను ! ఆ సిసింద్రీల విద్దర్నీ తల్చుకుంటేనే ఒళ్ళు జలదరిస్తుంది "భయంతో" అన్నాడు తన బావమర్ది వాడి చెల్లెలూ మనస్సులో ప్రత్యక్షంకాగా....

కిలకిలా నవ్వింది. ఎప్పుణ్ణవ్వినా అలానే నవ్వుతుంది. ఆ నవ్వంటే రాఘవరావు కెంతో ఇష్టం ఎప్పుడూ అలానే నవ్వుతుండమని అడపా దడపా అభ్యర్థనలు పారేస్తుంటాడు అమ్మందు. అలా అడిగినప్పుడల్లా నవ్వుతుంది. అంచేతే కాబోలు ఎప్పుడా నవ్వును వీక్షించాలన్నా అలానే అడుగుతుంటాడు ఒక నవ్వన్నా కన్పిస్తుందని !

నిజంగా చెప్పాలంటే ఇప్పటి నవ్వు మామూలుగా రోజూ నవ్వే నవ్వుకన్నా ఎంతో బావుంది ! కానీ రాఘవరావుకు చిరాకెత్తినట్టయి "ఏం నవ్వుతావ్ ?" అన్నట్టుగా కోపంగా చూశాడు.

"కానీ మాధవి అతనివేపన్నా చూడకుండా తురిమిన కొబ్బరంతా విస్తరాకులోంచి ఓ గిన్నె లోకి తీస్తూ— "ఆఫీసులో ఆఫీసర్తో సహా అందర్నీ పొడలగొట్టే వారు ఆ చిన్న పిల్లలకు భయపడ్డమా ?" అంది ఇంకా చిరుగా నవ్వుతూనే.

"అబ్బే ఏంలేదు ! సరదాగా అన్నాను. అంతే పెడదాంలే ?" అన్నాడు చిరునవ్వు నొరువు తెచ్చుకుంటూ, కానీ లోపల మాత్రం పీకుతూనే ఉంది. వారిద్దర్లో ఒక్కరున్నా చాలు— అదే తనకు సింహ స్వప్నమే ! ఇద్దరూ కన్పిస్తే.... అయ్యబాబోయ్! ఎప్పుడు తల్చుకున్నా ఇద్దరూ కన్పిస్తారు గానీ ఒంటరిగా ఎప్పుడూ కన్పించరు అర్మ !... ఈ విషయం మాధవి గనక పసిగడితే ఇంకేమున్నా ఉందా ? భార్య ముందు కూడా చులకనై పోడూ ? అంటేతే ఒప్పుకోవలసి వచ్చింది. మాధవి దృష్టిలో తనొక మహా ధైర్యశాలి ! పై ఆఫీసర్ల తందర్నీ పొడలగొట్టే ఘటికుడు ఎవరితోనూ చీవాట్లు పడలేని అభిమాన ధనుడు ! ఎన్నడూ ఆఫీసు పనుల్లో ఏ తప్పూ చేయని ప్రతిభావంతుడు ! (ఇదంతా కేవలం రాఘవరావు అభిప్రాయాలే గానీ, నిజంగా తన అభిప్రాయాలేమిటో ఎన్నడూ అతన్తో చెప్పలేదు మాధవి !).

తర్వాత ఏదో జ్ఞాపకం వచ్చి నేలంతా వెదకసాగాడు.

"ఏమిటండీ ?" అనిడిగింది మాధవి ఆశ్చర్యంగా

"ఏం లేదూ— ఇందాకటి నీ నవ్వుల తాలూకు నవరత్నాలేమైనా దొరుకుతాయేమోననీ.... !"

అతడి 'పాత విట్టు'కు నిజంగా హృదయ పూర్వకంగానే నవ్వి— "నా మొహంలా ఉంది !" అంది.

"నా కంతపెద్ద కాంప్లిమెంటే ? !" అని విట్టుపై విట్టువేసి మాధవి పీట మీదనే కుర్చుక్కూర్చున్నాడు. ఆ పైన ఏం జరిగిందీ మన కనవసరం !

* * *

"అమ్మా ! అక్కా బావా వచ్చేశారే !" అంటూ లోని పరుగుతీసింది పావు— రిక్షాలింకా దిగక ముందే !

బాబు రిక్షాల దగ్గరికి పరుగున వచ్చాడు. ఒక రిక్షాలోంచి మాధవీ రాఘవులూ ఒక దాంట్లోంచి మాధవి తండ్రిగారు దిగారు.

"ఠాం !"

అదిరి క్రింద పడ్డాడు రాఘవరావు ! మాధవి జాలిగా లేవదీసి దుమ్ము దులిపింది. "అప్పుడే మొదలు పెట్టాడే రాస్కెల్" అనుకున్నాడు కోపంగా. మాధవి తండ్రిగారిది చూసి బాధపడి బాబును మందలించారు. "ఊరికినే తిట్టడంకాదు చెయ్యి కూడా చేసుకుంటేనే గానీ బుద్ధిరాదు కోతి వెధవకి !" అనుకున్నాడు. మాధవి మాత్రం వింది. నవ్వు నాపుకోడానికి విఫల ప్రయత్నం చేసింది. అచ్చోసి, పైకే అనేశానేమో, మామగారూ విన్నారేమో !" అని గాభరా పడ్డాడు— కానీ "అంతా అయిపోయాక ఏమనుకుని ఏం లాభం ?" అని స్థిమిత పడ్డాడు.

"ఎందుకే అలా నవ్వుతున్నావ్ ?" అంటూ విదురొచ్చింది రాఘవరావు అత్తగారు.

"రండి బావా లోపలికి" అంటూ సాధారణగా పిల్చు కెళ్లింది పావు. ఆ ఆదరణ కావందించాడు గానీ దానికేదో విపరీత పర్యవసానం మాత్రం తప్పు ఏర్పడుతుందని మాత్రం ఊహించాడు. ఆంతేత చాలా జాగ్రత్తగా మసులుకోవాలని నిశ్చయించుకున్నాడు.

"కూర్చోండి !" అంది చిరునవ్వుతో వడ్డ కుర్చీ చూపిస్తూ.

వెంటనే ఏదో ఘర్షించినట్టు విజయగర్వంతో ఆ వడకుర్చీ చుట్టూ ఓ ప్రదక్షణం చేశాడు జాగ్రత్తగా దాన్ని పరిశీలిస్తూ. ఆశించినట్టు అందులో ఏ 'టిక్కూ' కన్పించక పోయేసరికి బాధగా కూలబడ్డాడు అందులోనే.

పావ అంతా గమనించి నవ్వింది.

"అచ్చంగా [illegible] నవ్వుతుంటే [illegible] !" అనుకున్నాడు.

"మంచి నీళ్లు కావాలేమో తేమ్మా బావకు !" ..... అమ్మను కాఫీ తొందరగా చెయ్యమని చెప్పు !" అన్నారు రాఘవరావు మామగారు.

పావ వెళ్లి మంచి నీళ్లు తెచ్చి ఇచ్చిందో గ్లాసులో.

ఆనందంగా అందుకుని నోట్లో కొద్దిగా పోసుకోగానే అతడి గొంతులోంచి "బాబోయ్ !" అనే కేక వెలువడింది ! మామగారు గాబరాగా "ఏమిటి నాయనా ?" అని అడిగారు.

"ఉప్పునీళ్లు" అని మూలిగాడు.

కితకితలా రావం కేసింది పావు. దాంతో బాబూ స్పృతి కలిపాడు.

* * *

భోయినానికూర్చున్నారిద్దరూ.

పావ, బాబూ ముందే భోంచేసేశారు గనుక మిగిలిన వలగురికీ వడ్డిస్తూ మధ్య కూర్చున్నారు. ఇక్కడా ఏదో అల్లరి చేస్తారేమో, ఇద్దరు కోతులూ కలిశారు— అని భయపడ్డాడు రాఘవరావు. అంచేత కూరలు వడ్డించుగానే తన్నన్నుకుమ్చాసి, ఉప్పూ పరాకు ఎక్కువేయ్యలేదు. ప్రవవరుచుకున్నగ్గానీ కలుపుకోవడంలేదన్నంలో.

ఆ రోజు వంటకాల్లో స్పెషల్ కోడిగుడ్డు తలుపు ! (క్లబ్బింగాలి 'పెళ్ళి' కాదేవారు !) పులుసు ముదట రుచూసే బ్రహ్మాండంగా ఉందని మెచ్చుకుంటూ గుడ్డుమీద తీరు వేశారు రాఘవరావు— [illegible] !

అప్పటిగ్గానీ అర్థం కాలేదు అది చెక్క కోడి గుడ్డు ('చెక్కకోడి' పెట్టిన గుడ్డుకాదు ! చెక్కతో చేసిన గుడ్డు !) అని !

* * *

భోయినాలయ్యాక విశ్రాంతి తీసుకుందామని పడక్కుర్చీలో పడుకో [illegible]

అంతే— "అమ్మోయ్ !" [illegible]

ఆ పడక్కుర్చీ [illegible] ఉన్నాడు. మాధవి [illegible] తమ్ముడి మీద చెప్పుకుంటూ [illegible] బోయింది.

"ఛ! ఏదో చిన్నతనం ! దానికే ఇంత కోప్పడ్తారా ?" అని భార్యను వారించాడు. ఆశ్చర్యంగా అతడివేపు చూసింది ! నిజంగా కసిగా ఉన్నా పైకలా అనకపోతే బావుండదనీ, అదీకాక ఇలా శాంతంగా ఉంటే వాళ్లల్లో పరివర్తన కన్పించవచ్చనీ అతడి భావన.

తర్వాత తన భావన తప్పని తెలిశాక "వీరిని మనవరంగా అపార్థం చేసుకున్నానే" అని బాధ పడ్డాడు.

* * *

ఆ మూణ్నాలుగు రోజులూ వారు చేసిన అల్లరి అంతా ఇంతా కాదు. చెప్పలేన్నేను ! చెప్పగలిగినా, చెప్పి అతడిని కించపరచడం నా కిష్టంలేదు ! అతడనలే ఒక తరహా మనిషి. అతనికి నా మీద కోపం కూడా రావచ్చు ! విరోధం పెంచుకోవచ్చు. నాకింతవరకూ విరోధులెవరూ లేరు ! ఇప్పుడు మాత్రం ఎందుకు ! ఏదో సరదాకు ఒక విరోధన్నా కావాలనుందిగానీ ఇతణ్ణి మాత్రం విరోధిగా చేసుకోలేను. అప్పుడప్పుడూ నాకు అప్పులిచ్చే కల్పవృక్షం మరీ ఈ రాఘవరావు !

ఇంతకీ చెప్పొచ్చేదేమిటంటే ఈపై సంఘటనలన్నీ ఆ నాడు జరిగిన 'కొన్ని' మాత్రమే !

* * *

నరక చతుర్దశి.

అందరూ ఆనందంగా టపాకాయలు కాలుస్తూ ఉంటే రాఘవరావు మాత్రం వంట్లో బాగోలేదని తల భారంగా ఉందనీ తలుపులు వేసుకుని ముసుగు తన్ని మరీ పడుకున్నాడు మామగారింట్లో తన క్కేటాయించిన గదిలో.

న్నాళ్లూ బావుండి పండుగనాడే ఈ వంట్లో బాగోక పోవడమేమిటా ?' అని బాధపడ్డారు అత్త మామలు. మాధవికి తెలుసు ఇంతకూ ఆ కుర్ర కుంకల కారణభూతులని ! 'భూతులు' కాదు 'భూతాలు' !! అనుకుంది. భర్తమీద జాలి, పాపం భూతి పర్పడింది. అతడి గదికెళ్లి ఎంత పిల్చినా తలుపు తెరవకుండా పడుకున్నాడు.... తర్వాత 'అల్లుడుకుంటా' అయిందని రూఢీ చేసుకున్నాక తలుపు తెరిచాడు మాధవి కోసం.

ప్రొద్దున్నే "ఎలాగుందండీ ఇప్పుడూ ?" అంటూ నవ్వు మొహంతో సుప్రభాతం పల్కింది. మాధవి ఈ అందమైన నవ్వు మోము తన సొమ్ము! ధనెంత అదృష్టవంతుడు ! అనుకున్నాడు రాఘవరావు జవాబు చెప్పకుండా.

"ఎలా ఉంది నాయనా !" అంటూ అత్తగారూ—

"ఎలా ఉంది రాఘవరావూ ?" అని మామగారూ ప్రశ్నిస్తూ ప్రవేశించారు.

"బాగానే ఉందండీ !"

"మంచిది ! ఈ రోజన్నా తగ్గింది. అదే పదివేలు !' అని సంతృప్తితో బైటికెళ్లి పోయారు గదిలోంచి.

మాధవిని దగ్గరకు తీసుకొని ఏదో చెప్పబోతూంటే బాబూ పావ ప్రవేశించారు (పావకంతో పుడకల్లా !). మాధవి చటుక్కున దూరంగా జరిగింది. బైటకు పోబోతూ మళ్లీ ఏ శ్లేషమన్నా గొడవచేస్తారేమోనని అనుమానంచేసి అక్కడే నిలబడి పోయింది.

"మీరు లేకుండా బొత్తిగా బాగోలేదు

బావయ్యా ! నిన్న రాత్రి !"— అన్నాడు బాబు.

"అవును ఎలా బావుం'ంది ?" అని కసిగా అనుకున్నాడు పైకి అనే ధైర్యంలేక.

"బావకు భయుంరా అంచేత...." అంది పావ నవ్వుతూ

పిల్లు అసాధ్యులా బాబూ— అనుకుంది మాధవి.

"ఏ భయమేమిటి ? తల నొప్పిగా ఉండి పడుకున్నానంతే .... అయినా భయం దేనికి" అన్నాడు 'గుమ్మడికాయల దొంగ భుజాలు తడుము కొన్నట్టు' అంటారు— ఇదే కాబోలు !

"నేనికేమిటి ?— టపాకాయలంటే !" తేలిగ్గా అంది.

"ఛీ, ఆటంబాంబులూ హైడ్రోజన్ బాంబులూ కూడా పేల్చేవాణ్ణిదివరకు !" అన్నాడు లాఘవ.

"ఏమో.... అలా అయితే నిన్నటిలా ముసుగు తన్ని పడుకోకుండా ఇవాళన్నా రండి ! ఏం ?" అడిగారిద్దరూ యుగళంగా.

"ఓయస్ !" అనేశాడు పిల్లల యెదుటన్నా తన ఆధిక్యతను నిలబెట్టుకుందుకు.

వాళ్లు వెళ్లిపోయాక— "పిల్లు పిల్లలా? పిడుగులు గానీ !" అని నిట్టూర్చాడు.

* * *

చీకటి పడింది.... సారీ.... కాదు ! చీకటి విడవలసిన వేళ దాటింది. అమావాస్యయినా చీకటి కరువైంది బొత్తిగా ! విధంతా ఎంతో సంద డిగా ఎండు వెన్నెల్లా ఉంది. నింగిని చూస్తే మాత్రం చంద్రుడు కన్పించడు గానీ వివిధ రకాల

దీపావళి

మందుసామాన్లు తమతమ ప్రతిభను నాటుకో డానికి చంద్రుడికంటే అందంగా ఎన్నో రంగు లతో కన్పించి మాయమవుతున్నాయి అప్పుడప్పుడూ.

ఇదంతా చూస్తూంటే అందరికీ ఆనందం గానే ఉంది గానీ, రాఘవరావు మాత్రం అవన్నీ తన ఒంటి మీదే కాల్చినట్టు బాధ పడుతున్నాడు. 'ఔట్లు', 'బాంబు'ల శబ్ద విన్పించినప్పుడల్లా ఉలిక్కి పడుతున్నాడు.

చిన్న నాటినుంచీ అగ్గిపెట్టెలూ, సాదా కాకర పువ్వొత్తులూ, ఎలక్ట్రిక్ వైర్లూ (నిజం ఎల క్ట్రిక్ వైర్‌లు కాదు — అదో దీపావళి సామాను! మహా అయితే మతాబాలూ తప్ప ఇంకేం కాల్చే వాడు కాదు. వాళ్ల నాన్నగారు కొనిపెట్టక్కాదు! భయంచేత ! ఆఖరికి కప్పగంతులూ తాటాకు టపాకాయల జోలిక్కూడా పోయేవాడు కాదు. ఈ ఇరవై అయిదువసంతాల్లోనూ. ఒకసారి మాత్రం విష్ణుచక్రం ధైర్యం చేసి ముట్టించ బోయి చెయ్యి కాల్చుకుని దాన్ని వదిలివేశాడు. భూచక్రాలు ఐదారు దాకా విజయవంతంగానే ముట్టించాడు కానీ ఓ మాటు అంటించగానే తన పువ్వులను గర్వంగా ఇతని కాలుమీదికి విర జిమ్మింది. అంతే— మళ్లీ దాన్జోలికి పోతే ఒట్టు ! ఇరవయ్యో యేడు నిండిన్నాటి నుంచీ దీపావళి బారి నుంచి తప్పించుకోడానికి మరోసాకు దొరి కింది ! "మనం ఇక పెద్దవాళ్ల మయ్యాం ! దీపావళి చిన్న పిల్లలగ్గా మనకేమిటి !" అని ఇంట్లోనే ఉండి పోయేవాడు.

అప్పట్నుంచీ ప్రతి సరళ చతుర్థశి దీపావళి రోజుల్లో విధిగా తలనొప్పి గట్రా ఎస్తుండేది. ఈ నాడిలా బరిగి కానీ లేపోతే చెవుల్లో దూది దోపుకుని ముసుగు తన్ని పడుకునేవాడే తన గది తలుపు బిడాయించుకు మరీ !

'సరిగ్గా ఐదేళ్లయింది దీపావళి రాత్రి బైటకు తొంగి చూసి!' అనుకున్నాడు. "అందంగా ఉందీ !" అని మెచ్చుకున్నాడు. 'ఆడదాని అందంవల్ల కొందరు కొట్టుకు చస్తారు ! ఈ దీపావళి అందం వల్ల ఒళ్లు కాల్చుకు చస్తారు !' అనుకున్నాడు. తర్వాత తన భావ పరంపరకు తనే ఆశ్చర్య పోయాడు— 'ఇంత గొప్ప ఊహలు నాకే రావడం' అని. 'ఐతే ఇకనుండి కథలు గట్రా వరకొచ్చిన్న మాట !' అనుకుని సంతోషించాడు.

"బావా, ఈ చిచ్చు బుడ్డి కాల్చండి !"

'ఇంత వేపుకు తింటూనే గొరన పూర్వకమైన బహువచన ప్రయోగం !' అని చికాకు పడ్డాడు రాఘవరావు.

చిచ్చుబుడ్డి చేతికందించాడు బాబు. అందు కుని దాన్ని చూసి అదిరిపడ్డాడు రాఘవరావు. అది మామూలు సైజు చిచ్చుబుడ్డి కాదు. బాబుగాడి సైజులో ఉంది. బాబుగాయే అందులో కన్పించాడు కూడా ! చెయ్యి వణికింది. చేతిలోంచి జారి పడు తుందేమోనని గిట్టిగా బిగించాడు పీడిసిలిని.

అసలింతవరకూ తన జన్మలో చిచ్చుబుడ్డి వెలిగించిన పాపాన పోయాడు కాదు. ఎలా మరి ఇప్పుడు వెలిగించడం ?.... ఒక్క అయిడియా స్ఫురించింది మెరుపులా.

"నువ్వే కాల్చెయ్యి బాబూ !" అన్నాడు రాఘవ రావు.

"చిచ్చుబుడ్డికే భయమా ?" అన్నాడు నవ్వుతూ బాబు.

"అబ్బే ! నా ట్వీడ్ పాంటు పాడయిపోతుం దేమోనని !"

"అలాగనకండి ! నాకు తెలుసు మీ భయ మేమిటో ?" అన్నాడు బాబు.

"అవునా ! బావకు చిచ్చుబుడ్డి అంటేనే భయం !" అంది పావ.

తన వేలిడంతలేరు. ఈ ఇద్దరు కుంకలూ తన లాంటి పెద్ద మనిషిని ఏట్టుకునలా అంటారా ? అని కోపంగా చూశాడు బాబువంక, పావ వంకా, మాధవి వంకాను.

"ఫర్వాలేదుగానీ వెలిగించండి !" ప్రాధేయ పూర్వకంగా అడిగింది మాధవి. "తన భర్త నేడిపిస్తుంటే తన నేడిపించినట్టు కాదూ ?" అని బాధ పడ్డదేమో!

విధిలేక ("ంకా నయం. ఏ ఆటంబాంబో, తారా జువ్వో ఇవ్వలేదు !" అనుకుంటూ) మెట్లు దిగి

దూరంగా చిచ్చుబుడ్డిని నిలబెట్టాడు.

బాబు అగ్గిపెట్టె ఇవ్వబోయాడు.

"కాకర పువ్వొత్తివ్వు !" అని అరిచాడు కోపంగా.

తను కాలుస్తున్న దాన్ని అందించబోయింది పాప.

"హు" అని మూల పెట్టెలో ఉన్న పెద్ద సైజు కాకర పువ్వొత్తు తీసుకుని వెళిగించాడు.

తర్వాత ధైర్యంగా చిచ్చు బుడ్డి వరకు వెళ్ళాడు. ఒకసారి బాబూ పాపల వంక గర్వంగానూ, మాధవి వంక దీనంగానూ చూశాడు. మాధవి జాలి పడింది. దూరంగా నిలబడి వంగి ఒక్కసారి చిచ్చు బుడ్డి మూతికి ఆ కాకర పువ్వొత్తు తగిలించి తిరిక్కూడా చూడకుండా ఒట్టు !) దూరంగా 'దౌడు' తీశాడు. అరుగు మీంచి గట్టిగా నవ్వులు విన్పిస్తూంటే, చిచ్చు బుడ్డిలోంచి పువ్వులకోసం చూశాడు. చిచ్చుబుడ్డిలోంచి కాదు గానీ అక్కడే పడేసి వచ్చేసిన కాకర పువ్వొత్తు మాత్రం పువ్వులు వెదజల్లుతూనే ఉందింకా. మళ్ళీ వారివైపు చూడకుండా (మొహం చెల్లక) మూతి బిగించి మళ్ళీ కాకర పువ్వొత్తు పట్టుకుని దాని దగ్గరికెళ్ళాడు.

మాధవి ఆతురుతతో చూస్తుంది. ఏం జరుగుతుందో అన్న బాధ కూడా స్పష్టంగా కన్పిస్తోంది మొహంలో. క్రొత్తగా పెళ్ళయిన ప్రాణం కదూ మరీ !

'ఢాం ! ! ! !'

అదిరి క్రింద పడ్డాడు రాఘవరావు. (అసలతని కాళబ్దం అంటే, అట్టే పడదు లెండి ! అంచేతే ఎప్పుడా శబ్దం విన్నంతనే పడ్తాడు !)

మాధవికిదంతా బాబూ పాపలు చేస్తున్న అల్లరి అని తెలుసు. మరీ ఎక్కువగా కోపం వచ్చింది. కానీ ఏం చెయ్యగల్దా ? "నా మొగుడొత్తి పిరికివాడు ! అతన్నీడిపించద్దు !" అనగల్దా ?

రాఘవరావు చుట్టూ చూశాడు. అత్త మామలు కన్పించలేదు. అంతేకాక ఆ వీధిలో ఎవరూ తన్ను చూసినట్టు లేదు.

భారంగా లేచి నిలబడి ఒళ్ళు దులుపుకుని "ఇంకా సయం. వారుండగా చెయ్యలేదు !" అని కాస్త తృప్తి చెందాడు.

కోపంగా అదోరకంగా మొహం పెట్టి (దాన్నే షేక్స్పియర్ మొహం అనేవాడు ఎమ్మార్ ప్రసాద్, అని మా ఫ్రెండోడు !) తన గదిలోకెళ్ళిపోయాడు, హోల్డాలంతా సర్దుకున్నాడు. తీరా సర్దుకున్నాక అత్తగారు కానీ మామగారు కానీ కారణమడిగితే ఏం చెప్పడం ? అని తన్ను తనే ప్రశ్నించుకుని జవాబు దొరక్క మళ్ళీ హోల్డాలు నిదివరకు లాగే చేసేశాడు కోపంగా.

ఇదంతా తలుపుచాటు నుంచి గమనిస్తున్న మాధవి అర్థం చేసుకోగలిగింది. ఎంతైనా ఆర్నెల్ల పాటు అతడితో కాపురం చేసిందికదా ! అంత మాత్రం అర్థ నర్థం చేసుకోలేకపోతే ఇంకెందుకా భార్యాత్వం ! ★



L 38-83 TL
హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్